# అభిప్రాయం

[illegible]తా బండి. బండి ఏమంత క్రిక్కిరిసి లేకపోయినా, ఆడవాళ్ళ పెట్టె బాగా ఖాళీగా వున్నా, సామాన్లు కూడా అట్టే లేకపోయినా ఎందుకో గభాలున అందిన పెట్టె ఎక్కి ఓ మూల చోటు చూసుకుని కూచున్నది సుశీల. అట్లా అంత తొందరగా కూచోకపోతే ఆ బండి కదిలిపోవచ్చు—లేకపోతే మంచి చోటే కాదు—బండి ఎక్కే ప్రాప్తమే వుండకపోవచ్చు అని ఆమె వూహ. ఇటువంటి వూహలు ఒక్క సుశీలకే కాదు. ప్రయాణం చేసేవాళ్ళందరికీ వుంటాయని ఆమె ఎరుగదు! తన ఒక్కర్తికే ఆ వూహ తట్టిందని కూడా ఆమె అనుకుని వుంటుంది. ప్రయాణం చేసేవాళ్ళకు ఇంటి దగ్గిర బయల్దేరటానికి మంచి కావాలి. స్టేషన్‌కు చేరుకోటానికి మంచి కావాలి. బండిలో ఎక్కటానికీ మంచి కావాలి. ఏమిటో అంత పట్టింపు. తనకు ఇటువంటి వాళ్ళను చూస్తే నవ్వొస్తుంటుంది. అందుకే అందిన పెట్టె ఏదో చటాలున ఎక్కి కూచున్నది. తను ఇంటి దగ్గిర బయల్దేరి వెళ్ళేటప్పుడు ఎవడో తుమ్మాడు—పిల్లి ఎదురయింది. అయినా తనకు బండిలో చక్కని చోటే దొరికింది. "ఏమిటో ఈ మనుషులు!" అనుకున్నది సుశీల కిటికీలోంచి తల బయట పెట్టి ఇంజను కేసి చూస్తూ.

బండి కదలటానికి ఇంకా వ్యవధి వున్నట్టుంది. సుశీల తల లోపలకు లాక్కుని—బోర్డు పైన పెట్టిన తన పెట్టె కేసి ఓసారి చూసుకున్నది. "ఈ రైల్లో దొంగలుంటారు. వాళ్ళు అసాధ్యులు. రైల్వే వాళ్ళు ఈ దొంగల విషయమై ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా—దొంగతనాలూ జరుగుతున్నయ్—హత్యలూ జరుగుతున్నయ్." అనుకుని తను మాత్రం చాలా జాగ్రత్తగా వుండాలనుకున్నది.

ఆ పెట్టెలో ఆట్టే మంది ప్రయాణీకులు లేరు. ఓ మూల ఓ ముసలాయనా ఆయన భార్యా కాబోలు కూచున్నారు. ఆమె నిద్దర్లో వున్నది. ఆయన ఏదో చదువుకుంటున్నాడు. ఇటు ప్రక్కగా ఎవరో కొందరు సిగరెట్లు కాల్చుకుంటూ ఏవో వ్యాపార విషయాలు ముచ్చటించుకుంటున్నారు. పైన ఒకాయన "ఫాను" తన బాబుగారి సొమ్ములా తనకేసి తిప్పుకుని హాయిగా పడుకున్నాడు.

సుశీల కూచున్న చోటుకు ఎదురుగా దగ్గిరగా ఒకాయన కూచున్నాడు. సుశీల తల ఆయన వేపు తిప్పింది. ఆ మనిషి తనకేసే చూస్తున్నట్లు గమనించి మళ్ళీ తల అటు తిప్పుకున్నది. ఆయన అట్లా చాలా సేపటి నుంచీ తనకేసే చూస్తున్నట్టుంది. బండి ఎంతకూ బయల్దేరక పోవటాన్ని చూసి "ఛస్" అనుకుని చిరాగ్గా ఓసారి కదిలింది సుశీల.

సుశీలకు ఎదురుగా కూచున్నాయనకు ఏం బుద్ధి పుట్టిందో ఏమో చటాలున లేచి, ఆమె

శ్రీ రావి కొండలరావు

పైనవున్న ఫాను గాలి సరిగా ఆమెకే వీచేట్టు దాన్ని సర్ది కూచున్నాడు. ఆమె ఇది గమనించి, చిరాగ్గా ఆయన వేపు చూసింది. ఆయనకు పాతికేళ్ళు దాటి వుంటాయిగాని—ముప్పై ఏళ్ళు వాడలేదు. తల అంతా ఎత్తుగా దువ్వుకున్నాడు. శుభ్రమయిన బట్టలు వేసుకున్నాడు. అమాయకంగా ఆమె వేపు చూశాడు.

"ఎందుకు తిప్పారూ ఆ ఫానూ?" అన్నది సుశీల మొహం చిట్లించి.

"మీకు గాలి అవసరం వున్నట్టు గమనించాను. మీరు అంత ఎత్తుగా వున్న ఫాను అందుకుని మీకేసి తిప్పుకోలేరని గ్రహించి......" ఆగాడు.

సుశీల మాటాడలేదు—చురచుర చూసింది.

కాస్సేపటికి బండి బయల్దేరింది. సుశీల ఓసారి సర్దుకుని—అటూ యిటూ చూసి వొంటి నిండా పమిట కప్పుకుని కిటికీగుండా ప్రకృతిని చూడటంలో నిమగ్నమయింది.

సుశీలకు ఇరవై రెండేళ్ళు దాటాయి. అందమైన పిల్ల. కొద్దిరోజుల కిందటే పెళ్ళయింది. ఆమెకు వొంటరి ప్రయాణాలు కొత్తవు. కాని, ఆమెతో భర్త రాగలిగేందుకు వీలేక—వొక్కర్తే బయల్దేరింది—పుట్టింటికి. సుశీల చదువుకున్న అమ్మాయి. తెలుగులో చాలా పుస్తకాలు చదివింది. ఇంగ్లీషులో కూడా కొన్ని ప్రయత్నించింది. పురుషులంటే ఆమెకు ఏమిటో ఒక రకమైన ఏహ్యభావం. మగవాళ్ళు మంచివాళ్ళు కారు. వాళ్ళు వొంటరిగా ఏ స్త్రీ కనుపించినా వదిలిపెట్టరు. తను చదువుకొంటున్న రోజుల్లో చాలామంది మగవాళ్ళు తనకు ఉత్తరాలు రాశారు. వాళ్ళందర్నీ తను "స్నబ్" చేయించింది. మగవాళ్ళకంటికి ఏ స్త్రీ కనబడినా, ఆమె అందంగా లేకపోయినా—ఆమె కోసం ప్రాణాలిస్తారు. ఇహ, అందకత్తె అయితే అసలు వూరుకోరు. "ఈ పురుషులంతా యింతే" అని చాలాసార్లు అనుకున్నది. మగవాళ్ళమీద సుశీలకున్న విజ్ఞానం అంతా యిదే! ఆమె చదివిన చాలా కథల్లో ప్రతి పురుషుడూ స్త్రీని చెరచినట్టే వుంది. లేకపోయినా అందుకు ప్రయత్నమన్నా వుంటుంది. "నిన్ను ప్రేమిస్తున్నాను—నిన్ను వాంఛిస్తున్నాను" అని మొగాడే ఏ స్త్రీతోనన్నా అంటాడుగాని—అతని ప్రాధాన్యం లేకుండా ఏ స్త్రీ కూడా తనంతగా తాను పురుషుణ్ణి వరించదు—అనుకొంటుంది సుశీల. ఆడదాన్ని చూడగానే మగవాళ్ళకు కలిగే బుద్ధి వేరు. మగవాడికి


SELF-IMPROVEMENT BOOKS

*New Techniques of Happiness*, by A. E. Wiggam Rs. 5-2.

*How to Win Friends & Influence People*, by Dale Carnegie. Lib. Edn. Rs. 4-4.

*How Our Minds Work* (How Mind & Body Influence each other) by C. E. M. Joad. Rs. 4.

*How to Develop Your Mental Powers*, by F Oss. Rs. 3-8

*How to Get and Use Money* by Herbert Cassm. Rs. 2-8

*Making the Most of Your Income*: How to Spend & Grow Rich, by R. E. M. Beale. Rs 2 8.

TARAPOREVALA'S

*"Treasure House of Books."*

210, Dr. D. Naoroji Road, Bombay-1.



పైనవున్న ఫానుగాలి సరిగ్గా ఆమెకే వీచేట్టు దాన్ని సర్ది..............

చూస్తే ప్రతి ఆడదానికీ ఆదే-బుద్ధి కలుగుతుందా!— అనీ ఆమె వూహాలు.

బండిలో ఆమె కెదురుగా కూచున్న ఆంజనేయులు పత్రిక చదవటంలో ఉన్నాడు. సుశీల అతన్ని గురించి ఆలోచించింది. అతను పత్రికను గమనిస్తున్న మిషతో దాన్ని చాటు చేసుకుని, తన వంకే చూస్తున్నాడని ఆమె భావించింది. నేరకనే తను ఈ మగాళ్ళ పెట్టెలో ఎక్కింది. తర్వాతి స్టేషన్లోనైనా మారిపోవాలి. తను చాలా దూరం వెళ్ళాలి. ఇంతదూరమూ ఈ వ్యక్తితో బాధపడటమేనా?— కాస్సేపటికి సుశీల తనకు తానే నచ్చ చెప్పుకున్నది—"కొంప మునిగిందేమీ లేదు. ఇంతమంది కూచున్న ఈ పెట్టెలో పట్టపగలు వీడు తనేం చేస్తాడూ"—అని. ఐనా ఆమెను చిరాగ్గానే వున్నది. ఏదో బాధగా అటూ యిటూ కదిలి ఆంజనేయులు చదువుకుంటున్న పత్రిక కేసి చూసింది. ఆయన గమనించి—"పత్రిక కావాలా?" అని యివ్వబోయాడు.

"అక్కర్లేదు" అన్నది సుశీల కైవిరిచి పోయ్యిలో పెట్టినట్టు. నీధన నాటకం— పత్రిక ఇవ్వటంతో నెమ్మదిగా తనతో స్నేహం చెయ్యవచ్చునని ప్రయత్నిస్తున్నాడు. తెలుస్తుంది వాడివాలకం—

ఆంజనేయులు నిజానికి సుశీలను చూడటం లేదు. అతను తీవ్రంగా పత్రికా పఠనంలో నిమగ్నుడయ్యాడు. ఒకటికి రెండుసార్లు సుశీల దగ్గినప్పుడూ, చిరాగ్గా కదులుతున్నప్పుడూ మాత్రం చూశాడు. కొంతసేపటికి సుశీల తల పట్టుకుని ఏదో బాధపడుతున్నట్టు కనిపించింది.

"తలనొప్పిగా వుందండీ?" అన్నాడు నెమ్మదిగా.

కొరకొర చూసి, "ఏం లేదు" అన్నది.

"నా దగ్గిర మందు వుంది. ఒక్క బిళ్ళ వేసుకుంటే." అంటున్నాడు—"నాకేం లేదంటున్నాగా" అన్నది అంతలాగే కసిరి.

"ష్టం" అన్నాడు అమాయకంగా. సుశీల ఆంజనేయులు కళ్ళకేసి చూసింది. అవి రెండూ సుశీల మాటలతో ఎంతో బాధపడ్డట్టు కనిపించినై.

సుశీల నిజంగానే తలనొప్పితో బాధపడు తున్నది. ఆంజనేయులు సిగరెట్టు వెలిగించాడు. ఆ పొగను భరించలేక కాస్సేపు చిరాగ్గా దగ్గింది. అయినా సిగరెట్టు విసిరి పారేశాడు — "మీకు పడదూ?" అంటూ. సుశీల జవాబు చెప్పలేదు. ఆమె జవాబు చెప్పే స్థితిలో లేదు. తలకాయ నొప్పి తీవ్రంగా పరిణమించేట్టుంది. కాఫీ అన్నా దొరికే ఆస్కారం లేదు. ఆయన ముందు ఇస్తానంటే వద్దన్నది. అప్పుడు మరి — లేకపోతే ఎవరో పరపురుషుడు తనకు మందిస్తే ఎట్లా తీసుకుంటుంది? కొంపతీసి ఆ మందు స్త్రీలను లొంగదీసే మందు కాదుకదా? ఇంకేమన్నా మందా? — సుశీల తలను రెండు చేతులతో నొక్కిపట్టుకుని వొళ్ళో దాచుకున్నది.

ఇన్నాళ్ళనుండీ ఈ తలనొప్పి ఇట్లా విజృంభించటానికి తగిన కారణమేమిటో సుశీలకు బోధపడలేదు. అది చాలా తీవ్రమయింది. ఈ రైలు పెట్టెలో మందుల షాపెక్కడిది? ఈ తలనొప్పిని భరించటం కష్టమయింది. అది తగ్గటానికి ఎన్ని విధాలా ఆలోచించింది. ఎటూ కనబడలేదు. ఆంజనేయులు దగ్గర మందు తీసుకోటం తప్ప ఇంకో గత్యంతరం లేదు!

ఐతే, సుశీల నోరు విడిచి అడగటానికి మనసు రాలేదు. ఎట్లా అడుగుతుంది? — ఈ తలనొప్పితో చావనన్నా చస్తాను గాని ఈ మనిషిని మందు అడుగుతానా? అనుకున్నది కాని [illegible]. ఆంజనేయులు కేసి చూసింది. ఆయన గమనించలేదు. "అబ్బా" అని మూలిగింది. ఆంజనేయులు వెనుదిరిగి సుశీల కేసి చూశాడు. తలపట్టుకుని బాధపడుతూ తనకేసి చూస్తున్న సుశీల కనిపించింది. "అంత బాధగా వుందా పాపం — మందు ఇస్తానన్నాగా —" అని ఆంజనేయులు పొట్లం తెరిచి, ఒక బిళ్ళ యిచ్చాడు. సుశీల కాదనలేదు. తను గొంతులో కొంత జయించింది, తను నోరువిడిచి కావాలని మందు అడగలేదు! — నిస్సందేహంగా అది తలనొప్పికి మందే. మందు వేసుకున్నాక సుశీలకు బాధ తగ్గింది. కాని ఆంజనేయులుకు కృతజ్ఞత చెప్పటానికి ఆమెకు మనసు రాలేదు. కాస్సేపటికి అతను చిన్నదిగా "ఏమండీ — తగ్గిందా?" అన్నాడు. "ఆ తగ్గింది." అన్నది సుశీల ముక్తసరిగా. తన బాధ తగ్గినంత ఆనందాన్ని పొందినట్టున్నాడు ఆంజనేయులు. సుశీల అది గమనించలేదు!


STATE LIBRARY HYDERABAD

## జయ స్తంభం

ఫోటో: శ్రీ వి. దుర్గాప్రసాద్

బండి బయలుదేరింది — చాలా స్టేషన్లు దాటి ఆగింది — కదిలింది — కొన్ని కొన్ని చోట్ల కాఫీ. టిఫిన్ లూ దొరికినయ్. సుశీలకు కాఫీ టిఫినూ ఆంజనేయులు తెప్పించాడు. డబ్బు సుశీల ఇచ్చింది. తన గురించి ఆంజనేయులు శ్రద్ధ వహించటం ఆమెకు ఏ మాత్రం ఇష్టం లేకపోయినా, కాదనటానికి పరిస్థితి కలిసి రావటం లేదు. ఆంజనేయులు మీద ఆమె కోపంగానే వున్నది. తనకు ఏం కావాలో కనుక్కుంటున్నాడు — అడ్డుతున్నా ఏదో తెప్పిస్తున్నాడు — తనకో మనిని బలవంతం చేస్తున్నాడు. తననే చూస్తున్నాడు. అన్నిగురించి ఆలోచించిన తను భావించగా లకు ఎన్ని ఎత్తులో వేస్తున్నాడు. తను లొంగుతుందా? అతనితో సంభాషణ సాగించకపోతే, తను ఎట్లా మసిలింది ఆంజనేయులు చెప్పు!

ఆ పెట్టెలోంచి చాలా మంది దిగుతున్నారు. ఎక్కుతున్నారు. సుశీల దిగలేదు. ఆంజనేయులు దిగలేదు. సుశీల దూరం వెళ్ళాలి. ఆంజనేయులు అంతకంటె దూరం వెళ్ళాలి!

ఆంజనేయులును పరిశోధించటానికి సుశీల ఎంతగానో ప్రయత్నించింది. ఆ దశ [illegible] పెట్టెను వెదుకుతున్నది. అప్పుడే చాలా



## అల్లరి పులుగు
(తైలవర్ణ చిత్రం)

చిత్రకారుడు:
శ్రీ హెచ్. వి. రామగోపాల్

అసహ్యంగా వుంది—పోవటానికి బుద్ధి రావటం లేదు. ఇంకో పెట్టెకు పోదామంటే ఇటువంటి అంజనేయుల్లు అక్కడ వుండరన్న గ్యారంటీ ఏమిటి? సుశీలకు ఆ పెట్టె వదలి వెళ్ళటానికి అవకాశం దొరక లేదు!

తను వొక్కర్తే కావటంమూలాన ఆ మెకు ఏమీ తోచటం లేదు. మాట్లాడుకోటానికి తగిన ఆడవాళ్ళెవరూ ఆ పెట్టెలో కనిపించ లేదు. ఎరిగున్న మగాళ్ళెవరూ లేరు—అంజనేయులు మాత్రం ఎదురుగా కనిపిస్తున్నాడు. అతనితో మాటాడటానికి ఆ మెకు ఎంత మాత్రం ఇష్టం లేదు.

"మీకు కొన్ని పుస్తకాలు యిస్తాను. చదవండి." అని అంజనేయులు కొన్ని పుస్తకాలూ, పత్రికలూ ఆమె ముందు పెట్టాడు. ఆ పుస్తకాలవల్ల ఆమెకు వొంటరితనం తగ్గివచ్చు. కాని అవి తీసుకోటానికి బుద్ధి కలగ లేదు. ఎరగని మగాడి దగ్గర—పుస్తకాలయితే మాత్రం అకస్మాత్తుగా తీసుకోటం ఏమిటి?—

"అక్కర లేదు లెండి" అన్నది.

అంజనేయులు బలవంతం చెయ్యలేదు!

సుశీల బండి దిగేలోపున అంజనేయులు ఆమెకు కావలసిన సహాయాలన్నీ చేస్తూ వచ్చాడు. కొన్నిటిని ఆమె పొందలేక పోయింది. కొన్నిటివల్ల నిజంగా ఆమె అంత సహాయం పొందింది! బండి దిగుతున్నప్పుడు సుశీల సామాన్లను కిందికి దించి, పోర్టరును కేక వేశాడు. వెళ్ళిపోతున్నప్పుడు కూడా సుశీల అంజనేయులు మీద కోపంగానే వున్నది. పోర్టరు వెనకాలే చరచరా నడిచి వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళిపోయిన తర్వాత అంజనేయులు పెట్టెఎక్కి తనచోటులో కూచుని, ఇంగ్లీషు పుస్తకం చదవటంలో పడ్డాడు. ఆఖరుకు సుశీల తనకు "థాంక్స్" అన్నా చెప్పకుండా వెళ్ళిపోయినందుకు అతనేమీ బాధపడలేదు. బండి బయలుదేరే వేళకు అతను దాదాపు సుశీలను మరచిపోయినాడు!

* * *

ఆ రాత్రి భోజనం చేసి, కబుర్లు చెప్పుకొని అన్నీ ఐనతర్వాత సుశీల తన మంచం మీద పడుకొన్నది. ఘటాలున అంజనేయులు గుర్తొచ్చాడు! అమాయికమైన అతని రెండు కళ్ళూ ఆమెకు స్పష్టంగా కనుపించినై. సుశీల మనస్సులో అంజనేయులు కదులుతున్నాడు. అతన్ని గురించి సుశీల ఆలోచించింది. పాపం—అతను లేకపోతే తను ప్రయాణం ఎంత కష్టంగా చేసివుండేది! తనకు కావలసిన సదుపాయాలన్నీ చూశాడు—తీవ్రంగా తలనొప్పితో బాధపడుతూ వుంటే మందిచ్చాడు—కాఫీ టిఫినూ అన్నీ తనకు తెచ్చి చూశాడు—పుస్తకాలు యిచ్చాడు—తనంటే ఎంతో అభిమానంగా అంజనేయులు చూశాడు. ఎందుకతను అలా చూశాడు? ఆమెకూ అతనికీ ఏమిటి సంబంధం?—అది దాన్ని చూస్తే ప్రతివాళ్ళకూ అభిమానం కలుగుతుంది. అది కేవలం ఏదో ఆకర్షణ—భ్రమవల్ల—ఐతే, అంజనేయులు మాత్రం అటువంటి దురుద్దేశంతో ఏ పనీ చెయ్యలేదు ఆ మెకు. ఘటుక్కున నవ్వొచ్చింది. తను దిగబోతున్నప్పుడు తన సామాను దించి, తనకు సహాయం చేశాడు. అమాయకంగా వున్న అతని కళ్ళను తను మరచిపోలేకుండా వున్నది. ఆ కళ్ళల్లో ఎక్కడా కల్మషమూ, కపటమూ లేవు. అంజనేయులను తను అపార్థం చేసుకున్నది—అతను మంచివాడు!

సుశీల ఇంకా ఆలోచించింది. బండిదిగిన తర్వాత కూడా తను అంజనేయులుమీద కోపంగానే వున్నది. అతనిమీద తనకు అంత కోపం కలగటానికి, అసహ్యం కలగటానికి—తగిన కారణాలకోసం సుశీల ఆ రాత్రంతో ఆలోచిస్తూనే వున్నది!